


కవర్ స్టోరీ

# సుజలాం... సుఫలం!

మనిషి ప్రాణం నీటిలోనే పురుడు పోసుకుంటుంది. పిడికెడు బూడిదయ్యాకా నీటిలోనే ముగుస్తుంది. అణువు నుంచి అస్థి దాకా.. నిరంతరం మన ప్రాణాధారమైన నీటిని ప్రాణప్రదంగా చూసుకుంటున్నామా? దానికి తగినంత గౌరవం ఇస్తున్నామా? ఒక్క గంట నీళ్లు లేకపోతే తలకిందులైపోయే మనం ఒక్క చుక్క నీటినన్నా ఉద్దేశపూర్వకంగా కాపాడుతున్నామా? ఇవన్నీ తప్పక ఆలోచించుకోవాల్సిన తరుణం ఇది. వ్యక్తిగానే కాదు దేశంగానూ, ఒక ప్రపంచంగానూ.. నీటికి ఎంతో ప్రాధాన్యం ఉంది. నీరు ఉంటేనే శాంతి, లేకపోతే యుద్ధం.. అనేంత తీవ్ర పరిస్థితి. ఈ ఏడాది నీటి దినోత్సవం నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి 'వాటర్ ఫర్ పీస్' పిలుపునిచ్చిన సందర్భంగా.. జల సంక్షోభాన్ని రుచి చూసిన, జయించిన కొన్ని దేశాల కథలు.. సుజల సాధనను సఫలం చేసే పాఠాలు.

... లక్ష్మీ హరిత ఇంద్రగంటి